నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,17 జూన్ 2024

బిసిల సంక్షేమానికి పెద్ద పీట

కలిదిండి,మేజర్న్యూస్: బీసీ నాయకుడు అంద్రా జు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాలుగోవ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన సందర్భంగా బీసీ నేతలతో కలిసి కుటుంబ సమేతంగా కలసి పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారని శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంద్రాజు దుర్గారావు. ఒడుగు గణపతి. తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు కొల్లాటి సత్యనారాయణ ఒడుగు గోపాలం కొల్లాటి మారాజు తిరుమల శెట్టి మనీ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి

నర్సాపురం,మేజర్న్యూస్ : భీమవరంలోని బిజెపి పార్టీ ఆఫీసులో జిల్లా ప్రధాన కార్యదర్శులు సమావేశం జిల్లాఅధ్యక్షులు,నార్నితాతాజీ ఆధ్వర్యంలో జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర బిజెపి సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ,రాష్ట్రపార్టీ క్రమశిక్షణకమిటీచైర్మన్పాకా వెంకట సత్య నారాయణ, జిల్లా కన్వీనర్ సుభాష్ రాజు, పులపర్తి వెంకటేశ్వరరావు ఇతర కార్యదర్శులు, నాయకులుపాల్గొన్నారు.

నేడు సిఎం చంద్రబాబు పోలవరం రాక

ప్రాజెక్ట్ పనుల పరిశీలన,అధికారులతో సమీక్ష



ఏలూరు,మేజర్న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల17వతేదీ సోమ వారం ఏలూరు జిల్లాలో పర్యటించను న్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన మొదటి పర్యటనను పోలవరంతో ప్రారంభించనున్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలిం చడంతోపాటు, ప్రాజెక్ట్పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షించనున్నారు. ఈనెల17వ తేదీసోమవారం ఉదయం 11గంటలకు ఉండవల్లి నుండి హెలికాప్టర్లో బయలుదేరి ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్ట్సైట్కి 11.45ని.లకు చేరుకుంటారు.మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులను కలుసుకున్న అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 1.30 ని.ల వరకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ లో ప్రాజెక్ట్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకుంటారు.అనంతరం మధ్యాహ్నం 1.45 ని.లకు ప్రాజెక్ట్ అతిథి గృహానికి చేరుకుంటారు.మధ్యాహ్నం 2.05ని.లనుండి3.05ని.లవరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణపనులపై అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 4గంటలకు ప్రాజెక్ట్ సైట్ నుండి హెలికాప్టర్లో ఉండవల్లి బయలుదేరి వెళతారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించి,సమీక్షించిన మంత్రి డా.నిమ్మల

పోలవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పర్యటించనున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామా నాయుడు పోలవరంలో ఆదివారం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణపనులలో ప్రతీ అంశంలో వాటి నిర్మాణ ప్రగతిని ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తారని, ఆయా ప్రాంతాలలో ఇంజనీరింగ్ సిబ్బంది పనుల ప్రగతిని ముఖ్యమంత్రికి తెలియజేస్తారన్నారు. అనంతరంఅధికారులతో సమీక్షిస్తార న్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యావేణిని మంత్రి ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతిని మంత్రి ఆదేశించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకు పాలన

అభయాంజనేయ స్వామి ఆలయంలో మంత్రి పార్థసారథి పూజలు

ఏలూరు,మేజర్న్యూస్ : ప్రజల ఆకాంక్షల మేరకు పాలన అందిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖామంత్రికొలుసు పార్థసారథిఅన్నారు. హనుమాన్ జంక్షన్లోని అభయాంజనేయస్వామిని ఆది వారం దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.ఈసం దర్భంగా పురోహితులుమంత్రిప్రత్యేకపూజలు నిర్వహిం చారు. మంత్రివర్యులు వేద ఆశీర్వచనం చేసి,అభయాంజ నేయ స్వామి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథిమాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఘన విజయాన్ని అందించారని, వారి అవసరాలకుఅనుగుణంగా,వారిసమస్యల పరిష్కాం మే ధ్యేయంగా తమప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషిచేస్తానని, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ పేదవాడికి అందిస్తామన్నారు. అనంతరం హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు వరకు అభిమానుల విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.విజయోత్సవ ర్యాలీలో సీతారాం పురం, మీర్జాపురం, గొల్లపల్లి, తుక్కులూరు మీదుగా నూజివీడు చేరుకున్నారు.అన్ని గ్రామాలవద్ద ప్రజలు పెద్దఎత్తున రోడ్ల పైకి వచ్చి మంత్రిపై పూల జల్లులు చల్లి తమ అభిమానాన్నిచాటుకున్నారు.ప్రతీగ్రామ ప్రధాన కూడలిలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు గజమాలలతో మంత్రిని సన్మానించారు.ప్రజలు చూపిన అభిమానంతో మంత్రి తడిసి ముద్దయ్యారు.ఈ కార్యక్రమంలో బాపులపాడు, పెదపాడు, నూజివీడు మండలాల కూటమి పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, చలమల శెట్టి రమేష్ బాబు, సుంకర సుభాష్చంద్రబోస్,అట్లూరి శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాసరావు, నూతక్కి వేణు, అక్కినేని చందు,లింగంకిషోర్,దేవినేని డెలా రాము,అట్లూరి రమేష్, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: శశిస్కూలు ప్రక్కన ఉన్న క్రీడా ప్రాంగణాన్ని సంపూర్ణ క్రికెట్ స్టేడియంగా రూపుదిద్దు కోబోతుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.వానపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంటూ ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని క్రీడలకు సంబంధించిన సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా శారీరక దారుఢ్యంతోపాటు యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. త్వరలోనే పట్టణంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న ఇండోర్ స్టేడియంతో పాటు స్విమ్మింగ్ పూల్‌ను కూడా త్వరత్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు.

సుధాకర్ చిన్న,సలాం తదితరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలోపైబోయినరఘు, వర్తనపల్లి కాశి,నరిసే సోమేశ్వరరా వు, పుల్లాబాబి,అడపాప్రసాద్,కేశవబట్లవిజయ్, మానికుమార్, ముఖేష్, రమేష్, వెంకటరామయ్య, దాట్ల జగన్నాధం, గుండు మోగుల సురేష్ బ్రదర్స్, రామ్మోహన్, రాంబాబు, సత్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుండే అంతర్జాతీయ స్థాయికి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

నరసాపురం,మేజర్న్యూస్: గ్రామ స్థాయి నుండి ఆటలలో పాల్గొని ఎంతోమంది ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా అభివృద్ధి అయ్యారని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం పట్టణంలో చిన్నమామి డిపల్లిలో శ్రీశ్రీశ్రీ నాగారమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకర్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు లోను కాకుండా ఇటువంటి ఆటలలో పాల్గొని అభివృద్ధి కావాలన్నారు. పండుగలు, ఉత్సవాలు జరిగే సందర్భాలలో చెడు వ్యసనాల వైపుయువతప్రభావితం కాకుండా క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేబండారు మాధవ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పీఠంలో ఘనంగా ఫాదర్స్ డే

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్: ఆరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కరిపిండి రామకృష్ణ, వారి శిష్య బృందం యోగా గురువు బాబా రాందేవ్ ఆదేశానుసారం తాడేపల్లిగూడెం పట్టణంలో విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలో ఫాదర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం యోగసాధకులు వారి వారి పితృదేవులకు సన్మానం పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రంధి ప్రసాద్ సారధ్యంలో ఆంజనేయరాజు, సుజాత, సుభద్ర, గుప్తా, మల్లేశ్వరరావు, పెంటపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కృష్ణాజి, ఎన్ఐటి ఉద్యోగి చక్రధర్ సాయికుమార్, యోగసాధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తండ్రి గొప్పతనం, విలువ గురించి కరిబండి రామకృష్ణ, పలువురు వక్తలు మాట్లాడారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

బక్రీద్ అసలు పేరు ఈదుల్ అద్ హో
త్యాగం చేస్తూ నిర్వహించుకునే పండుగ
మనిషిలోని ఈర్ష్య ద్వేషాలను,
చెడు ఆలోచనలను బలి ఇవ్వాలి
ఆర్థికంగా ఉన్నవారు తప్పనిసరిగా కుర్బానీ ఇవ్వాలి

అగిరిపల్లి,మేజర్న్యూస్:బక్రీద్'అంటే ముస్లిములు మేకలనూ, గొర్రెలనూ, ఒంటెలను బలిచ్చి బిర్యానీలు వండుకు తినే పండుగన్నది చాలా మంది ముస్లిమేతరుల భావన. నిజానికి 'బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హో' అంటే – "త్యాగాల పండుగ అన్నది. దీనికి రెండు నెలల ముందు వచ్చే మరొక పండుగ "రంజాన్" దీని అసలు పేరు "ఈదుల్ ఫిత్ర్" అంటే– "దానాల పండుగ.ఈ విధంగా ఇస్లాం నిర్దేశించే రెండు పండుగల్లో మొదటిది – "దానాలు విస్తృతంగా చేస్తూ నిర్వహించుకునే పండుగ రమజాన్ అయితే రెండవది "త్యాగం చేస్తూ నిర్వహించుకునే మరొక పండుగ బక్రీద్.

త్యాగాల పండుగ" ఈ పదం వినటానికి, చదవటానికి చాలా ఆశ్చర్యంగా ఉంది కదూ! ఎందుకంటే "పండుగ" అంటే ఇంటిల్లిపాదీ కొత్త బట్టలు, రుచికరమైన ఆహారాలు వండుకు తింటూ సంతోషంగా గడపటం అన్నదే అందరికీ తెలిసింది.కానీ, ఇస్లాం దీనికి పూర్తి భిన్నంగా మీ ఇంటిల్లిపాదీ జరుపుకునే పండుగలో అగత్యపరులు, అవసరార్థులు, బీదలను,మీదగ్గరిబంధువులను,మీ ఇరుగుపొరుగువారిని కూడా మీ సంతోషంలో భాగస్వాములుగా చేసుకుని, వారికి మీకు కలిగి ఉన్నంతలోదానమిచ్చి,మీరుతినే దానిలో వారిని కూడా భాగస్వాములుగా చేసుకుని పండుగ చేసుకోవలసిందిగా ఆజ్ఞాపిస్తుంది.అందుకే ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి ఒక పండుగను "దానాల పండుగ " అని.మరొక పండుగను "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగింది.

.ఏమిటీ త్యాగాల పండుగ..సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం పై జంతువులలో వేటినో ఒక దానిని బలిచ్చి ఎవరికి వారు వండుకు తినటానికి కాదు. అసలు కారణం– ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసిఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది.మరొకభాగంబంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే,ఈ విధంగా సమాజంలో బీదలు, బంధువులు, ఇరుగుపొరుగు వారికీ జంతువును బలి ఇచ్చిన జంతు మాంసం నుండి మూడొంతుల్లో రెండొంతులు ఇవ్వటం అన్న ప్రక్రియద్వారా ఒక వ్యక్తిలో త్యాగనిరతిని, దాన గుణాన్ని పెంపొందించటం అన్నది వాస్తవానికి ఈ బక్రీద్ పండుగను నిర్దేశించటం వెనుక ఉన్న అసలు మౌలిక లక్ష్యం.

ధర్మంలో ప్రార్థన, ఉపవాసం, జంతు బలి ఇవ్వటం వగైరా క్రతువులు ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్దేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే! ధర్మంలో సదాచారణ "గమ్యం" అయితే క్రతువులన్నీ "గమనాలు" అవుతాయి అంటే గమ్యాన్ని చేర్చే సాధనాలన్న మాట. దైవమార్గంలో ఒక వ్యక్తి చేసే ఆరాధనలైనా, బలిదానాలైనా స్వీకరించబడాలంటే ముందు అతని సదాచారణ బాగుండాలి. అదే లేనప్పుడు ఎన్ని ఆరాధనలు చేసినా ఎన్ని బలిదానాలిచ్చినా.మరెన్ని క్రతువులు నిర్వర్తించినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి.ఇక బక్రీద్ రోజున దైవ మార్గంలో ఒక వ్యక్తి జంతు 'బలి దానం' ఇవ్వటం అన్న క్రతువుతో "ఖుర్బానీ (త్యాగం)" అన్న ప్రక్రియ పూర్తి అయిపోదు. నిజానికి ఒక వ్యక్తి చెయ్యవలసిన "ఖుర్బానీలు (త్యాగాలు)" ఏమిటో ఈ క్రింది ఖురాన్ వాక్యంలో చదవగలరు."మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకూ మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు" అమితంగా ప్రేమించే వాటిని త్యాగం చెయ్యటం?అమితంగా ప్రేమించేధనాన్నిత్యాగం చెయ్యగలగాలి. అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఇతరుల పట్ల ఉండే

ఈర్ష్యా–ద్వేషాలను బలి ఇవ్వాలి.వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి. చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలి.కాబట్టి బక్రీద్ రోజు జంతు బలి ఇవ్వటం అన్నది ఒక కేవలం ప్రవక్త ఇబ్రహీం (అలై) బలికి ఒక 'గుర్తు ' గా నిర్వర్తించే క్రతువు అయినప్పటికీ.. దైవ మార్గంలో అమితంగా ప్రేమించే వాటిని అంటే– మనిషి అమితంగా ప్రేమించే ధనాన్ని, ఆహార పదార్థాలను, వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.. దానితో పాటు ఈర్ష్యా–ద్వేషాలను, బలహీనతలను, చెడు కోరికలను బలివ్వాలి. ఈ రకమైన త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటం అన్న ప్రక్రియకు సార్థకత చేకూరుతుంది.

ఒకవేళ నేడు ముస్లిం సమాజంలో బక్రీద్ ను పురస్కరించుకుని ఎందరో ఎన్నెన్నో బలిదానాలు ఇస్తున్నప్పటికీ ఖురాన్ ఆశిస్తున్నంత స్థాయి వ్యక్తిత్వ నిర్మాణంచాలా మందిలో అభివృద్ధి చెందటం లేదంటే.. అర్థం చేసుకోవలసింది చాలా మంది బలి (ఖుర్బానీ) అన్న క్రతువును ఏదో పుణ్యం కొద్దీ సెంటిమెంటుగా నిర్వర్తిస్తున్నారే తప్ప ఆ జంతు బలితో పాటు అసలు బలి ఇవ్వవలసిన వాటిని బలివ్వటం లేదనే అర్థం.కాబట్టి దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తూ మీ అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జేసి,జిల్లా ఎస్పీ

పోలవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పోలవరంప్రాజెక్టు డ్యాం సైట్‌ను సందర్శించనున్న సందర్భంగా సిఎం పర్యటన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిఅంశాలవారీగా సంబంధిత అధికారులతో ఆదివారం ప్రాజెక్టు డ్యాంవద్ద సమావేశ మందిరంలో ఆమె సమీక్షించారు.ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిగా ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ఎవరికి అప్పగించిన పనులు వారు నిర్వర్తించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఈ నెల 17వ తేదీ ఉదయం పోలవరం డ్యామ్ సైట్లోని హెలిపాడ్ కు చేరుకుంటారు. ప్రజా ప్రతినిధులు తదితరులను కలుకున్న అనంతరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు .అనంతరం పోలవరం డ్యాం సైట్ ప్రాంతంలో వివిధ పనుల ప్రగతిని పరిశీలిస్తారు. స్పిల్ వే,గైడ్‌బండ్, గ్యాప్ వన్, టూ, త్రీ,అప్పర్ స్ట్రీమ్ కాపర్ డ్యాం,డౌన్ స్ట్రీమ్ కాపర్ డ్యాం,పవర్ హౌస్‌ను పరిశీలిస్తారు.ముఖ్యమంత్రి పరిశీలించే పనుల ప్రాంతాల్లో పూర్తి వివరాలను అందజేసేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డిమేరీ ప్రశాంత్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను అక్కడ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పరిశీలించారు .అవసరమైన సూచనలు, ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేశారు.సమావేశంలోఐటిడిఇ ప్రాజెక్టు ఆఫీసర్ యం.సూర్యతేజ,పోలవరం ప్రాజెక్టు ఏస్ఈ నరసింహమూర్తి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాసన సభ్యులను కలిసిన లూధరన్ దేవాలయ సభ్యులు

నర్సాపురం,మేజర్న్యూస్ : శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ను స్థానిక క్రీస్తు లూధరన్ దేవాలయ ఏ క్లాస్ పెరిష్ సభ్యులు కలసి అభినందనలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆదివారం జరిగినఈ సందర్భంగా శాసన సభ్యులు నాయకర్ మాట్లాడుతూ మీ ప్రార్థనలు, దీవెనలు,ఆశీర్వదాలు నా గెలుపుకు కారణము అని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రేవరెండ్ చొప్పల ప్రకాష్ అంబెడ్కర్, చైర్మెన్ బొంద శాంసన్ రాజు ,కోశాధికారి రావి కృపరావు, చర్చ్ దెలిగేట్స్ సోదదాసి విజయనంద రాజు , మాట్టా సుధీర్ మోహన్ , గుమ్మడి ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు

పోలవరంలో ఉరుములు మెరుపులు చిరు జల్లులు

పోలవరం, మేజర్ న్యూస్: పోలవరం మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన చిరుజల్లులు కురిసాయి. ఓ మోస్తరు ఈదురుగాలులు వీచడంతో విద్యుత్ సరఫరా కొంతసేపు నిలిపివేశారు. వాతావరణం మేఘావృతమై చల్లబడింది. ఉదయం నుండి ఎండతీవ్రతకు ఇబ్బందులు పడిన ప్రజానీకానికి కొంత ఉపశమనం కలిగింది.

నరసాపురం పురపాలక సంఘము

నరసాపురం పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్లాను గ్రాంటు, EIUS Grant & మునిసిపల్ సాధారణ నిధులతో వివిధ పనులు చేపట్టుటకు

ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 467/2023- ఇ-1,536/2023&513/2020-ఇ-1మరియు ఇ-2,తేది.15-06-2024.

1. బిడ్ అమ్మకం ప్రారంభ తేదీ మరియు సమయం : 17-06-2024 ఉ??గం. 11.30లకు
2. బిడ్ దాఖలు ముగింపు తేదీ మరియు సమయం : 02-07-2024 సాఎంగం.4.00లకు
3. ట్రైస్ బిడ్ తెరచు తేదీ మరియు సమయం : 02-07-2024 సాఎంగం.4.30లకు.

తదుపరి వివరాలను www.eprocurement.gov.inలోని e'ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమిషనర్
నరసాపురం మునిసిపాలిటి

నరసాపురం పురపాలక సంఘం
నరసాపురం ఫోన్ నెం. 08814-273332

ఎమ్మెల్యే బొలిశెట్టి, టిడిపి నేత బాబ్జితో మాజీ మిలటరీ మెన్ భేటీ

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: మిలిటరీ మాధవరం ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ గ్రామ సమస్యలు మరియు మన మాజీ సైనికుల సమస్యలు పరిష్కారం కోసం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసును, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జీని కలిశారు. ఏ క్రమంలో ప్రధానంగా మాధవరం నుండి కంసాలిపాలెం వెళ్ళే రహదారి,ఎర్రకాలువ మీద బ్రిడ్జి, ఎప్పటినుండో అపరిష్కృతంగా ఉన్న మన బాడవ గండ్లు సమస్యలను ఇరువురు నాయకులు దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో సమస్యల పరిష్కార దిశగా పాలన మొదలు పెడతామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిలిటరీ మాధవరం ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు బోళం వీరయ్య అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన కుంకుళ్ళమ వార్షికోత్సవాలు

ద్వారకతిరుమల,మేజర్ న్యూస్: క్షేత్ర దేవతగా విరాజల్లుతున్న కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవాలు ఆదివారం సాయంత్రం తో ముగిశాయి. ఉదయం 8:00 లకు ఉత్సవ మూర్తికి నవ కలశ స్థాపన, శ్రీ చక్రార్చన, సప్తశతి పారాయణ, పూర్ణహుతి, ఆశీర్వచనము, పండిత సత్కారము లతో అమ్మవారి వార్షికోత్సవాలు ముగిసినట్లు ఆలయ పూజారి ముసులూరి భైరవస్వామి తెలిపారు. గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలి

గ్రామీణ ప్రాంతాల్లో మాలిక వసతులు కల్పించాలి
రిటైర్డ్ ఐపీఎస్,జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ పిలుపు

ఏలూరు, మేజర్న్యూస్ : 'గ్రామీణ యువత-వలసలు- నిరుద్యోగం' అనే అంశంపై ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలో జరిగిన సదస్సు కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాషా అధ్యక్ష వహించారు. ఈ అంశంపై ఐపిఎస్ మాజీ అధికారి,జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ఆధారిత, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే, వలసలనుఅరికట్టడం సాధ్యమవుతుంది. ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా, యువత రష్యా, ఇజ్రాయిల్, గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్ళి యుద్ధాల్లోనూ మరియు ప్రమాదాల్లోనూ ప్రాణాలు కోల్పోతున్నారు. మోడీ ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని ఆచరణలో నెరవేర్చలేదన్నారు. ఉపాధి సమస్య పరిష్కారం కోసం మనమంతా ఐక్యంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు". ఇదే అంశంపై పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను ఉద్దేశ్యపూర్వకంగా భర్తీ చేయకుండా, విదేశీ పెట్టుబడులతోనే పెద్ద ఎత్తున ఉపాధి కల్పించబడుతుందని పాలకవర్గాలు యువతను దగా చేస్తున్నాయన్నారు.

'భూమి సమస్య- సామాజిక న్యాయం' అనే అంశంపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి సునీత అధ్యక్ష వహించగా దళిత బహుజన మహాసభ నాయకులు వై కోటేశ్వరరావు మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల ప్రజలకు భూమి దక్కాలని,దాని కోసం పోరాడాలన్నారు. ఇంకా ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై కేశవరావు తదితరులు సందేశాలు ఇచ్చారు.

హామీల కంటే రెట్టింపు అభివృద్ధి

ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి

ఏలూరు, మేజర్న్యూస్ : ఎన్నికల ప్రచార సమయంలో తాను ఏదైతేచెప్పానో దానికి రెట్టింపు అభివృద్ధి చేస్తానని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)అన్నారు. ఆదివారం స్థానిక మూడవ డివిజన్ లో బడేటి పర్యటించారు. స్థానిక రామలింగేశ్వర రావు దేవస్థానం కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భారీ కేక్ కటింగ్ చేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంటిమాట్లాడుతూ, తనను భారీ మెజారిటీతో గెలిపించిన టీడీ పీ, జనసేన,బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు పాదాభి వందనములుతెలిపారు. తొలి సారిగా పోటీ చేసిన తనను ఏలూరు నుండి భారీ మెజారిటీతో గెలిపించి నందుకు చాలా సంతోషంగా ఉందనిఅన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తానని తెలిపారు. టీడీపీ ఎన్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ఆధ్వర్యంలో పలు సమస్యలు దృష్టికి తీసుకువచ్చారు. 3, 4,5 డివిజన్ ప్రజలు నీటి సరఫరా సక్రమంగా లేకపోవ డంతో అనేక ఇబ్బందులకు ఎదుర్కొం టున్నారని, తెలిపారు. తక్షణం సమస్యను పరిష్కరించి సబ్మెర్సిబుల్ పంపు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, రుప్పా రాంబాబు,దాలి త్రిమూర్తులు, పొందూరు శంకర్, జలా శివశంకర్, గుంటూరు ప్రకాష్, వీరబత్తిన రత్తయ్య, వనిత, షేక్ రిజ్వానా సుల్తానా, సరిపల్లి పెద్దిరాజు, బోన్ లోకేష్, రవి, హరి, వీరాబత్తుల శ్యామ్, స్వరూప్ రాజేష్, రూపేష్, తెరపల్లి కనకరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లిని స్నేహపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

నర్సాపురం, మేజర్న్యూస్ : మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కోటిపల్లి పద్మ, ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్లను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆదివారం వారి నివాసంలో స్నేహ పూరకంగా కలిశారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని, నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయాలపైకొద్దిసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న ఆలయానికి విరాళాలు

ద్వారకాతిరుమల, మేజర్న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. ఒక భక్తుడు పథకానికి మూడు లక్షలు అందించగా బొప్పన సురేష్ అనే భక్తుడు నిత్యాన్నదాన పథకానికి 50వేల 116 రూపాయలు విరాళం అందించారు. దాతలకు అధికారులు విరాళా బాండ్లను పత్రాలను అందజేసి స్వామివారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.

శివారు ప్రాంతాలకు త్రాగునీరు అందించాలి

కైకలూరు, మేజర్న్యూస్: ఉమ్మడి కృష్ణ జిల్లాలో శివారు ప్రాంతం కైకలూరు నియోజకవర్గంలో త్రాగునీరు లేక పలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో పంచాయతీ చెరువుల్లో నీరు లేకపోవటంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు తీసుకు రావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టచివరి ప్రాంతాలకు మంచినీరు సరఫరా సమస్య కోసం ఆహార పౌరసరఫరాల శాఖ,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి వినతిపత్రం అందించినారు. అలాగే గత వైసిపి పాలనలో కైకలూరులో జరిగిన సివిల్ సప్లై బియ్యం స్కామ్ లో నిందితులను తొందరగా పట్టుకునే శిక్ష పడేలా చూడాలని కోరారు. అలాగే కైకలూరు జనసేన పార్టీ ప్రస్తుత పరిస్థితులు గురించి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లినారు. ఆయన స్పందించి వెంటనే సమస్య పరిష్కరించేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో కలిదిండి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బెల్లపుకొండ వెంకన్న బాబు, కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురపు రాజబాబు, కైకలూరు జనసేన పార్టీ నాయకులు మైగాపుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం పర్యటనలో భద్రతా చర్యలపై ఐజి,ఎస్పి సమీక్ష

ఏలూరు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 17వ తేది సోమవారం పోలవరం పర్యటన నేపథ్యంలో ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ డిమేరీ ప్రశాంతి పోలవరం ప్రాజెక్టు ప్రాంతములో భద్రతాపరమైనటువంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వి.వి.ఐ.పి భద్రత కొరకు తీసుకోవలసిన చర్యలను గురించి సమీక్షించారు. అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అధికారులకు తగిన సూచనలు సలహాలు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో విధి నిర్వహణ చేయాలని, ఎటువంటి ఆటంకాలు కలగకుండా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలనిఆదేశించారు. ఎక్కడఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్క అధికారి ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటూ అధ్యంతం ముఖ్యమంత్రి పర్యటన సజీవుగా సాగేలాగా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో విధి నిర్వహణ చేయాలనికోరారు. పోలీసులు చేయవలసిన పనులను గురించి, చేయకూడని పనులు గురించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చిన ఏలూరు రేంజ్ ఐజి, ఏలూరు జిల్లా ఎస్పీ.

ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

ఏలూరు,మేజర్న్యూస్: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ముద్రించిన కరపత్రంను ఆదివారం ఉదయం ఆ పార్టీ నగర కార్యదర్శి పి కిషోర్, ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలలో పేదలకు 25శాతం ఉచిత సీట్లు కేటాయించాలని ఆన్నారు. కానీ ఎక్కడ ఇది అమలు కావడం లేదని విమర్శించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వారు ప్రతిఏటా 10 శాతం పైగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. విద్యార్థుల నుండి ఫీజులు మాత్రమే కాకుండా, మెటీరియల్ పుస్తకాలు, డిజిటల్ క్లాసులు, ఏసీ బ్లాక్లు, ఎగ్జామ్ ఫీజు, స్కూలు డెవలప్మెంట్ ఫీజులు వంటి రకరకాల పేర్లతో విద్యార్థులు,వారి తల్లిదండ్రుల దగ్గర నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇంత పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏమైనా కలిస్తున్నారా అంటే అదీ లేదు అన్నారు. ఎందుకంటే ప్రభుత్వాన్నిబంధనల ప్రకారం ప్రతి స్కూల్ నందు విద్యార్థులకు విజ్ఞానం పెంచడానికి ప్రత్యేకంగా లైబ్రరీ, ల్యాబ్, క్రీడా పరికరాలతో కూడిన తగినంత ఆటస్థలం ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడ టీచర్ల నిష్పత్తి, క్లాస్ రూములు, బాత్రూములు ఉండాలన్నారు. కాబట్టి ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా ప్రతిఏటా ఫీజులు పెంచుతున్నటువంటి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు కె రామాంజనేయులు, వి సాయిబాబు, బి జగన్నాధ రావుపాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరుతూ అవగాహన ర్యాలీ

భీమవరం,మేజర్న్యూస్: ప్లాస్టిక్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడిస్తుందని, అవగాహన రాహిత్యంతో విద్యావంతులు కూడా ప్లాస్టిక్ వస్తువులనే వాడటం దారుణమని స్థానిక రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణ్ కుమార్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక,పర్యావరణశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతుబజార్లో రైతులు వినియోగదారులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు ఏళ్లుగా రైతు బజార్ ఆఫీసర్గా భీమవరం రైతు బజార్ లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలుమార్లు ఈ విషయాలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 50 శాతం వినియోగదారుల్లో చైతన్యం కలిగి గుడ్డ సంచులను వాడుతున్నారని అన్నారు. పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ మాట్లపూడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటంతో అంతుపట్టని వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్లాస్టిక్ వాడకంపై నిషేధించడానికి ప్రభుత్వం కొన్ని చట్టాలను చేసిందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధ ప్రతిజ్ఞ నిర్వహించి నెలలో రెండు,మూడు సార్లు ఈ విషయంపై తనిఖీలు చేపట్టాలని, వ్యతిరేకించిన వారిపై పర్యావరణం చట్టం కింద చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు నాగన్న, బొల్ల రాముడు, శ్రీరామూర్తి, మోటుపల్లి సత్యనారాయణ, వేలూరి విద్య సాగర్, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: లయన్స్ క్లబ్ తాడేపల్లిగూడెం ఆదివారం కడకట్లలోని జనతా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో అధ్యక్షులు ఎల్ఎన్ వంగపండు రామోహనరావు అధ్వర్యంలో కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాల బృందముతో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు లయన్ పదం కుమార్ గుప్తా(డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్) ఆర్థిక సహకారం తో132 మందికి కంటి పరీక్షలు చేసి, ఉచిత కంటి ఆపరేషన్లు నిమిత్తం 14 మందిని నిడదవోలు హాస్పటల్ నకు పంపారు. 23 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బొలిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఆలోచించి తాడేపల్లిగూడెం పట్టణంలో మంచి పార్కును ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పార్కు తన వంతుగా సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పి యం జె ఎఫ్ లైన్.మదన్ మోహన్అగర్వాల్(రీజియన్చైర్పర్సన్) పాల్గొన్నారు. ఈకార్యక్రమములో కార్యదర్శి చిన్నం జగదీష్, కోశాధికారి హరిబాబు, బాపయ్య శర్మ, పేరూరి కాశయ్య, సుంకర శ్రీనివాస్ రావు, దాట్ల లక్ష్మీపతి రాజు, లక్ష్మీనారాయణ, సన్నిధి సూర్యనారాయణ మూర్తి, భీమవరపు మహాలక్ష్మి,పచ్చ వెంకటేశ్వరరావు, బత్తుల ప్రసాద్, మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవత, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెనుగొండ,మేజర్న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పెనుగొండ మండలం మరియు ఎస్వీకేపీ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో పెనుగొండ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ప్రజలు 47 మంది షుగర్ మరియు బిపి కీళ్లనొప్పులు, గుండె సమస్యలు వారు 22 మంది ,దంత వైద్య శిబిరానికి మొత్తం 69 మంది హాజరైనట్లు మానవత పెనుగొండ మండల అధ్యక్షులు నేమాని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ శిబిరంలో అమృత హాస్పటల్ మరియు రత్నాస్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ పెనుగొండ వారి సహకారంతో ఎస్వికెపి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో అమృత ఆస్పటల్ డాక్టర్ వల్లభనేని కిషోర్ మరియు డాక్టర్ పి. భార్గవ్ సాయిరాం వైద్య సేవలు అందించారు. అంతేకాకుండా డాక్టర్ మేడపాటి మురళి జోగి రెడ్డి దంత సమస్యలకు సేవలందించారు. ఈ శిబిరంలో మానవతా ఉపాధ్యక్షులు నల్లమిల్లి విజయరాజ కోశాధికారి బచ్చు లక్ష్మి నరసింహ మూర్తి, రీజినల్ డైరెక్టర్ కర్రి నరేందర్ రెడ్డి, మానవతా డైరెక్టర్స్ కాకర శశి కుమార్, మురళీకృష్ణ , రమేష్, కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు షేక్ మస్తాన్, అత్యం నవీన్, తానేటి దివాకర్, వసంత కుమార్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ అగ్రనేతల ఫ్లెక్సీలు చించి వేసిన యువకులపై కేసు నమోదు

భీమవరం,మేజర్న్యూస్: భీమవరం మండలం తాడేరు,కరుకువాడ బేతపూడి గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్స్థానిక ఎమ్మెల్యేపులపర్తిరామాంజనేయులకు శుభాకాంక్షలు తెలుపుతూ సుమారు 50వేల రూపాయలతో వివిధచోట్లఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఇద్దరు యువకులు పల్సర్ మోటార్ సైకిల్ పై వచ్చి శనివారం రాత్రి ధ్వంసం చేశారు.

వారు ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన సీసీటీవీ ఫుటేజ్ పోలీసులు సేకరించారు. ఇద్దరు యువకులపై రూరల్ పోలీస్ స్టేషన్లోఆదివారం ఉదయం 11గంటలకు టిడిపి ,బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైయస్ పాలెంలోఉచిత వైద్య శిబిరం

నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ : మండలంలోని యర్రం శెట్టి పాలెంలో పాలకొల్లుకు చెందినఉమా హాస్పిటల్ డాక్టర్ కావలి ఉమాదేవి చే ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ఈ శిబిరాన్నిసర్పంచ్ యర్రం శెట్టి నాగ ముత్యమాంబ ప్రారంభించారు. నొప్పి లేకుండా నార్మల్ డెలివరీ, హై రిస్క్ ప్రెగ్నెన్సీ లాప్రో స్కోపి, అల్ట్రాసౌండ్ గర్భసంచి ఆపరేషన్లు,క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు, అండాశయంలోని గడ్డలు,నీటి బుడగలు, తొలగించుట తదితర విషయాలపైశిబిరానికి వచ్చిన స్త్రీలకు డాక్టర్ అవగాహన కల్పించారు.

పేషెంట్లకు పరీక్షించి మందులు ఉచితముగా అందజేశారు. మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున హాజరై మహిళలకు వచ్చే అనేక రకాల వ్యాధుల గురించి డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. పెద్ద ఎత్తున డాక్టర్ గారిని స్త్రీలకు వచ్చు వ్యాధులు గురించి సలహాలు అడగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టిబాబులు,కోఆర్డినేటర్విశ్వ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సిబ్బంది,తెలగంశెట్టి వాసు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకొల్లు, మేజర్న్యూస్: సీఎం చంద్రబాబు టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో చించినాడ గోదావరి ఒడ్డున ఉన్న 4 ఎకరాల స్థలాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. ఈ మేరకు ఆదివారం కాస్మో కాంప్లెక్స్ లో గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన నూతన కార్యవర్గం సమావేశం జరిగింది. గతంలో వలె క్రీడా పోటీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమావేసం నిర్ణయించినట్లు చెప్పారు. పాలకొల్లు నుండి ఇతర రాష్ట్రాలు దేశాల్లో ఎందరో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు సెటిల్ అయ్యారని వారు పాలకొల్లు వచ్చినప్పుడు టూరిజం కేంద్రంలో ఉండేలా అన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నట్లు చెప్పారు. తమ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా ఎందరో రాష్ట్ర, జాతీయ క్రీడాకారులు తయారయ్యారని తిరిగి అటువంటి ఘనత సాధించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ శ్రీనివాసరాజు, కార్యదర్శి వి వి సోమరాజు, కోశాధికారిగా ఆర్. రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు,

హెల్పింగ్ హార్ట్స్ సేవలు అభినందనీయం

ఏలూరు,మేజర్ న్యూస్: తల్లి దండ్రులు ఇచ్చిన పాకెట్ మనీతో వృద్ధులు, వికలాంగులు, అనాధ పిల్లలకు సేవ చేయడం అందరూ గర్వించదగ్గ విషయమని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ఏలూరు హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ 3వ వార్షికోత్సవం రామకృష్ణాపురం ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి కింద నివాసం ఉంటున్న పేద కుటుంబాలు, అనాధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ నూర్జహాన్ పెదబాబు హెల్పింగ్ హార్ట్స్ వార్షికోత్సవ కేకును కట్ చేశారు. అనంతరం పేదలు, అనాధలకు బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పరుపులు దోమతెరలు దుప్పట్లు పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ వాటర్ బాటిల్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా మధ్యాహ్నం విందు భోజనం అందజేశారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మూడో వార్షికోత్సవం నిర్వహిస్తున్న హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చదువుకున్న వయసులోనే తల్లిదండ్రులు ఖర్చులకు ఇచ్చే డబ్బులతో పేదలకు సహాయం చేయాలని ఆలోచన రావడం గొప్ప విషయం అన్నారు. సేవా దృక్పథం కలిగిన యువత ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గత 3 సంవత్సరాలుగా హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 350 రోజులకు పైగా వేలాది మంది పేదలకు భోజనం అందించి వారి ఆకలి తీర్చారన్నారు.

250కి పైగా పేద పిల్లల పుట్టిన రోజులు అనాధ, వృద్ధ ఆశ్రమాలలో నిర్వహించి చిన్నారుల మఖాల్లో సంతోషాన్ని నింపారన్నారు .దీపావళి, సంక్రాంతి పండుగా రోజుల్లో అనాధాశ్రమాలకువెళ్లి వారికి టపాసులు, బట్టలు,మంచి భోజనం అందించి చిన్నారులకు సంతోషం కలిగించారన్నారు. రక్తదాన శిబిరాలనునిర్వహించడం వంటి మంచి కార్యక్రమాలు నిర్వహిసు న్నారు అన్నారు. వీధి కుక్కలు ప్రమాదవశాత్తు మనుషులను కరిచిన ప్రాణాపాయం జరగకుండా రేబీస్ వ్యాక్సిన్ టీకాలు వేయించడం ఇది గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు, హెల్పింగ్ హార్ట్స్ సంస్థ వ్యవస్థాపకులు షేక్ హఫీజ్, ఆయన తండ్రి షేక్ సలీం, తల్లి ఆజ్మీ, సేవా సంస్థ సభ్యులు షరీఫ్, ఆలీఫ్, షారూక్, గణేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.